కీర్తనలు

# దైవభక్తి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# దైవభక్తి

(అను పాటల పుస్తకము)

[illegible] ప్రకాశరావు

గుంటూరు
వాణీ ముద్రాక్షరశాలయందు
కె. బి. కృష్ణారావుచే
ముద్రింపబడియె.

శ్రీరామ.

ఆర్యులారా ?

నేను విశాఖపట్టణజిల్లాలోఁ బుట్టి విశాఖపట్టమునందుఁ బెరిఁగి ప్రస్తుతము గుంటూరునివాసినై యుండుచున్నాను. నేను సంచరించిన ప్రదేశములలో భగవద్భక్తులును మన్మిత్రులునగు సోదరసోదరీమణులు సదాపాడుచుండు వరుసలరీతిగను, ప్రఖ్యాతములగు కృతులరీతిగను సులభశైలిని పాటలను వ్రాసినాడను. ఈకృతి జగత్ప్రఖ్యాతికెక్కిన శ్రీ భద్రాచల సీతారామున కీయఁబడినది. తన్నాయకుని భక్తులు దీనిమన్నించి గ్రహింతురుగాక.

చ. సుగుణులు పండితోత్తములు- శాస్త్రపురాణ వి
శారదుల్ రఘూ
వరుచరణారవిందముల వాంఛఁ దగం గొల్చు
చునుండునట్టిసోఁ
దరులును, సోదరీమణులు తప్పక దీనిబఠించుచుండ నే
కరిగిరిధాము రామునకుఁ గబ్బ మొసంగితిఁ బ్రేమఁజూడుఁడీ॥

గుంటూరు,
అరండలుపేట,
3.1.13.

ఇట్లు,
భవద్విధేయుఁడు.
ప్రయాగ ప్రకాశరావు.

శ్రీరామ.

# దైవభక్తి

1 నవరోజు- ఆది (పంచతుండనరవల).

1 గణపతింగొలిచిన- మనుజులెవ్వరికైన
ననిశముం జేకురు- నఖిలసంపదలు॥ శ్రీ॥ గ॥
2 గజవదనునియాశ్రి- తజనావనుని
భజియించువారల- పాపముల్ బాపుసిద్ధి॥ గ॥
3 మోదకమ్ములా- మోదముతోలం
బోదరునకునిడి- పూజించిసిద్ధి॥ గ॥
4 నరభక్తులకెంతో- బరువేమోయని
గరికపూజయెమహా- ఘనముగనెంచుసిద్ధి
5 నిరతముభక్తుల- నేలెడువాని
కరుణామయునిప్ర- కాశవరదుని॥ గ॥

2. కాఫీ—ఏకతాళం.

(తాండవ నృత్యకరీ).

కరుణచేఁ గావవేమిరా। గజానన॥

1 హారిశౌనకభృగు- వరరుచిగౌత
మాంబరీషవినుతా॥ గ॥ క॥

2 నాగవిభూషణ- నగసుతతనయా
యోగినిచయగేయా॥ గ॥ క॥
3 సత్యసంధాయక- శక్రసంస్తోత్ర
మృత్యుంజయపుత్రా॥ గ॥ క॥
4 మూషకవాహన- దోషహారణపరి
పోషితదాసజన॥ గ॥ క॥

3. కాంబోది—ఆది (సారసాక్షు వేగ రాగదరా).

శారదా నామీఁద దయయుంచుమా
పారదాభదేహా॥ శా॥
1 శారద, గానవి, శారదసతతము
గోరెద, మునునెడ, నారదనుతపద॥ శా॥
2 వాణి, సరసిజ- పాణి, కమలజు
రాణి, పన్నగ- వేణి, కళ్యాణి॥
శశాంకముఖి- శోణాధరిసుమ
బాణజితాపాంగి- భక్తప్రకాశుఁడ॥ శా॥

4. (తాండవనృత్యకరీ).

గానవినోదకరీ- సరస్వతి
విద్య వినోదకరీ॥ గా॥
1 జ్ఞానదాయివని- మానసముననిను
పూనిభజించెదను- సర॥ గా॥
2 మంజులభాషిణి- కుంజరగామిని
యంజలిజేసెదను సర॥ గా॥

3 కమ్మని తేనియఁ జిమ్మెడుపల్కుల
నిమ్ముగనీగదవే॥ సర॥ గా॥
4 శారదేందునిభ- చారుశరీరిణి
భూరికృపాజలధి॥ సర॥ గా॥

5. శంకరాభరణం—రూపకం.
(నిన్ను బాగడతరమా)

జానకీ, రామా- సకలగుణస్తోమ, రామ॥ జా॥
1 ధ్యానమే యా- ధారమనుచు
మానసమునఁ- బూనసయితి॥ జా॥
2 రామరామ- రామయను
నీమముతో- నిన్ను వేఁడ
సోమశేఖరుఁడఁగాను- సోమరినేగాని
సామాన్యుఁడనీచరిత్ర- జాలమౌ లేమయిన నెరుఁగ
గామాదివిదూరప్ర- కాశార్చితపదయుగళ॥ జా॥

6. హిందూస్తాని—భయిరవి ఏక.
మానుజనావనా- రామ.

రారా రఘునందన- రాజీవదళలోచనా బ్రోవ॥ రా॥
1 నూరజదాకార- మారీచసంహార
కోరిపిలిచితిర- కొమరునిగావ నిటు॥ రా॥
2 తాటకనుద్రుంచి- తపసియాగముఁగాచి
దీటుగసీతావ- ధూటితోఁగూడి యిటు॥ రా॥
3 నాకాధిపాధిప- నారదనుత భూప
కాకుత్స్థకులదీప- ఖండితహరచాప॥ రా॥

4 వాసిగభద్రాద్రి- వాస శ్రీప్రకాశ
దాస మనోల్లాస, ధాతనుత యీశ॥ రా॥

7. బాగాళ—ఆది.
(మునుపే తెలియకపోతినా).

నినునే కనుఁగొన నయితినా
జనకా, త్మజహృ- చ్చోరరఘువీర॥ నిను॥
1 పెనుసం, సార కీడచేఁజిక్కి-
పృథ్వీసుఖంబులె- స్థిరమనియుంటిని॥ ని॥
2 కనకా సనమునఁ గూర్చుండంగన్
సనకా దులుబరాబరులు తెల్పంగని
గనికా చయములు కీర్తింపంగన్
మునులు, సురలుమే- లనిదీవింపఁగ
గనులపండువుగఁ- బ్రకాశనుతహారి॥ ని॥

8. సింధుకమాన్—అట.
(చక్కనిసామి మాట్లాడవదేమి).

రక్షింపవే నను- రామచంద్రప్రభో
పక్షిరాడ్వాహన- పాపవిమోచన॥ ర॥
1 సీతామనోహర- శ్రితజనోద్ధార
దాతవనుచు నీ- దరిఁజేరినారా॥ ర॥
2 అనుదినముననిను- మనమునఁ దలఁచిన
మనసుకరఁగదాఁయెనుగదా శుభదా॥ ర॥
3 ఇహసుఖముల శా- సింపగలేదుర
రహిప్రకాశపా- లాశుభశీలా॥ ర॥

## 9. హిందూస్థాని తోడి—ఆది.

(రామనీకు నామీద రాదా నీదయ).

మానసమా యింత- మందబుద్ధియేలనే
పూనిక శ్రీహరి- పూజయొనర్పవు॥ మా॥

1 ధనముపైనినాశ- దనరంగఁజెందెదు
మనముననొకతరి- మాధవునిఁగోరవు॥ మా॥

2 తర్కవాదముల- దరిజేరుచుందువు
అర్కనిశాకర- నయనునిగోరుము॥ మా॥

3 రామచంద్రునిసం- రక్షణగోరుము
సామరత్వమువిడి- ప్రకాశునిగూడి॥ మా॥

## 10. శహానా—ఆది.

(వాసుదేవనారాయణశౌరి వరకా సుభధారి).

పురుషోత్తమ- పీతాంబరధారా॥
సరగున బ్రోవ- సమయమిదేరా॥ పు॥

1 నరపశుండనే- నజ్ఞానుండఁ
దురితారంభుఁడ- దోషకరుండఁ॥ పు॥

2 మానియాగరక్షణ- దీక్షాచణ-
మానిత దివ్యగుణా- భరణహరే॥ పు॥

3 గురుభవసాగర- తరణైకనౌకా
శరణాగతరక్షణ- బిరుదాంకా॥ పు॥

4 ప్రాకటముగ భ- ద్రాచలవాసా
పరిపాలిత సూర్యప్రకాశదాసా॥ పు॥

## 11. బేహాగ్.—ఆది.

(జాడయీవాడకేగేనో).

ఈతటి సైరించునో- సీతారాముఁడు॥ ఈ॥

1 పాతకుఁడనా- పక్షముల్ నఱకగఁ
బాధపడుచునుంటిని॥ సీతారాముఁడు॥ ఈ॥

2 కలుషనిచయముల- నిలయమౌ సంసార
జలధిలో పలమునుంచునోఁ దేలించునో॥ ఈ॥

3 శంకలేకనుతన- వంకకుఁ బిలుచును
బింకములను బల్కునో- ప్రియమిచ్చునో॥ ఈ॥

4 శ్రీగిరినిలయుఁడు- కాంచనచేలుఁడు
పరమదయాసాంద్రుఁడు- ప్రకాశనుతు॥ ఈ॥

## 12. కేదార—ఝల్వా.

(మారసుందరా- నానేరమేమిరా).

అంబుజోదరాప్రి- యాంగనాసంగిరా
అంబుదశరీరా సతతంబుగోరినా హాహారె। అం॥

1 ఈజగంబులోన నే- నెనరి వేల్పుఁగాన న
వ్యాజకరుణాభరణా దినరాజవంశభూషణా॥ అం॥

3 మహానిధ్యానిరత కౄర- దానవాళిశిక్ష బుధ
మానవాళిపక్ష- వనమాలికాంకితవక్షహారె॥ అం॥

3 శ్రీగిరినివేశా భక్తకలుష పాశనాశా
ఘనసూర్యప్రకాశ నీ- దాసహృద్వికాస హారె॥ అం॥

13. భైరవి—రూపకము.

(ఉండేదే రాముడొకడు).

సీతాపతినినునమ్మితి- శ్రీరఘుమెప్రోవుము సుమతి॥ సీ॥
వాతాత్మజసుగ్రీవుల- నేలీరునబ్రోచితివో॥ సీ॥

1 నిరతమునీ గానభజన- పరులనురక్షింతువను
బిరుదువిన్నాను లేరనీ- బిరుసుతనమదేరా
శరణనివేడంగవిభీ- షణునకు రాజ్యమొసంగవె
పరమదయాసాంద్రా భక్త-పాలనరఘురామచంద్ర॥సీ॥

2 గురువరేణ్యు నాజ్ఞవడసి యిరువురగసౌమిత్రింగూడి
సురరిపుసుబాహుద్రుంచి- త్వరగమిథిలకేగి
గురుతరమౌ శివచాపము- గూలనేసి, భూజాతఁ
పరిణయమై యయోధ్యకుఁ- బరెంచు ప్రకాశవినుత
ఇనకులవంశోద్ధార- మునిమానససంచార॥ సీ॥

14. భైరవి—చాపు.

(నమిశౌ శ్రీగణనాథ గజానన).

నాపాలిదైవమ- నాపెన్నిధానమ
కాపాడిరక్షించుమా. సీతారామ॥ నా॥

1 దైవమీవేయని- తలచుచుంటినిరా
జీవదళనేత్ర- సుజనమిత్ర॥ నా॥

2 కొఱమాలినసీచ- కూటమునందుండి
చిరకాలముంబుచ్చితి॥ సీ॥ నా॥

3 దరిలేనిభవమహా- దధిలోమునింగి నే
దరిజేరుటదియెన్నఁడో- సీ॥ నా॥

వాసిగభద్రాగ- వాసప్రకాశ
దాసపోషసురేశ సీ- నా॥

15. సింధుకమాంచీ—ఆది.

(చక్కని స్వామి మ్రొక్కెడవదేలరా).

ఇనశశిలోచన- ఇభరాజపాలన
సనకసనందన- సన్మునివందన॥ ఇ॥
1 ఇనకులోద్ధరణా- దనుజసంహరణా
ప్రణుతామరగణ- ప్రవిమలసుగుణా॥ ఇ॥
2 ఖండేందుధరశర- ఖండనజగదేక
మండననుతియుత- కుండలాభరణా॥ ఇ॥
3 భద్రగిరీశా- పాలితప్రకాశా
రుద్రసఖావన- సుహాసవదనా- ఘన॥ ఇ॥

16. నాటకురంజ—ఆది.

(మొరవినవేరా- కరుణచేకోరా)

రవిరాజనేత్ర- రమణీయగాత్రా
కవిజనస్తోత్ర- ఖరదూషణామిత్ర॥ ర॥
1 మందరధీరా- మహితవిచారా
సింధుగంభీరా- శ్రితజనోద్ధారా॥ ర॥
2 ఎన్నిజన్మంబుల- నిన్నెగొలచునటు
మన్నించిప్రోవవే- పెన్నిధానమ రామ॥ ర॥
3 పాకశాసననుత- పావనచరిత
ప్రాకటముగ సూర్య- ప్రకాశసంస్తుత॥ ర॥

### 17. హిందూస్థాని తోడి—రూపకము.

ఇంతజాలమేల- ఇటురమ్ము కృపాలవాల॥ ఇం॥

1 శాంతమూర్తి వనుచును భ్రాంతిచేతను వేడితి
చింతామణి కరుణింపవె- చెంత చేర్చి బ్రోచుటకు॥ ఇం॥

2 ఈశ్వరనుత చరణా- ఇనవంశ విభూషణా
శాశ్వతఫలదాయి వని- సాగిమ్రొక్కుచుండగాను॥ ఇం

3 హరిసుతుంబరిమార్చి- హరిపుంగవునోదార్చి
హరియటన్న నాదరించి- హరిముఖులను గారవించి॥ ఇం॥

4 ప్రయాగప్రకాశాఖ్యంచ- బహువిధముల వేడుచుండ
నయమించుకచూడకుండ- నాకమున జెలంగుచుండి॥ ఇం

### 18. సావేరి—ఆది.

స్మరియింపవె శ్రీరాముని- ఓమనస॥ స్మ॥
పురుషోత్తముని పొంగుచుం బలుమఱు। స్మ॥

1 రాతినినాతిగ- ప్రీతిం జేసిన
సీతాపతిని- జేతోముదమున॥ స్మ॥

2 గరుడునిమూంపున- నరిగెడువానిని
హరిసుతుబాధల- నణచెడువానిని॥ స్మ॥

3 పరుసములాడక- భక్తులం గూడుచు
కరిగిరినిలయుప్ర- కాశవరదుని॥ స్మ॥

### 19. హిందూస్థాని కాఫీ—ఏకతాళం.

(హరిచరణా స్మరణామృతపానము)

కాలము వృధాగ- గడప కేమనసా
శ్రీలలనేశుని- చింతన సేయవె- కా॥

వేలకొలఁదిధన- మిల లోఁగూర్చిన
శీలసంపదలఁ- దేలుచునున్న
నాలుగక్షరములు- నయముగ నేర్చిన
నీలమేఘాభుని- నిరతముదలఁచుము॥ కా॥

2 తులలేని తొడవులఁ- దొడిగినగాని
కలజనములలో- మెలఁగినగాని
కొలువుకూటమునఁ గొప్పవహించిన
జలజదళేక్షణున్- సతతముదలఁచుము॥ కా॥

3 దక్షుఁడై యీశ్వర- ధనువుఁ ద్రుంచెను
పక్షవిహీనుని- రక్షించినఘనుఁ
దక్షిణకరుణాక- టాక్షునిమఱచిన
శిక్షకులోనై- చెడిపోదువుసుమి॥ కా॥

20. కాఫి—ఏక.

(కోపమురాదా- యెవ్వరికైన)

ఎందుకీభువిలో- నిష్కారణముగ॥ నె॥
బంధుమిత్రాదుల- నందఱఁగూడి
మందరోద్ధరువన- మాలినిఁదలచమి॥ నె॥

2 సకలచరాచర- జంతుజాలంబులో
వికసితజ్ఞానవి- వేకసంపన్నుఁడై
అకలంకుఁడౌ హరి- నాటలఁ బాటలఁ
నికతాళికయున- నేమఱియుండిన॥ నె॥

3 హరినారాయణ- యాపదుద్ధారక
కరివరదానను- గావవెయనుచును

పరగసారంగతం- బురహారోన్మనియమ్
వరశ్రుతిగుమిలోఁ- బ్రోధించనిజను॥ డెం॥
4 కరిగిరినిలయుని- సురుచిరాకారుని
వరరూపముమును- దలనుంచుకొని
పురుషో త్తమనను- బ్రోవవెయనుచును
మఱిమఱిప్రకాశ- వరదుని వేడక॥ నె॥

## 21. (శ్రీ) రాగం—ఆది.

(రామానన్ను బ్రోవరా భద్రాచలరామా).
నిన్నే నమ్మితిరా- శ్రీసీతారామ
యితరుల వేడబోనురా॥
1 మున్నహల్య- సన్నుతింపఁ
మన్ననగైకొనవా॥ రామ॥
కన్నడసేయక- గానవెరవిసుతుఁ
నన్నును దించి- యంగినుబ్రోవవె॥ నిన్నే॥
2 శరణన్నని- దరిఁ జేర్తువని
బిరుదునే- విన్నారా॥ రామ॥
వరభద్రాచల- వాసప్రకాశ
వరదరమేశ- వందితసురేశ॥ నిన్నే॥

## 22. శంకరాభరణం - ఆది.

కొనియాడ వలయున్ - కోదండ పాణిని॥ కొ॥
అనిశము శ్రీహరి - నార్త శరణ్యుని॥ కొ॥
1. భూప వరేణ్యుని - పుణ్యాచారిత్రుని
దాపస వరదుని - దైత్య సంహారుని॥ కొ॥

2. నారదాదులు శ్రీమ - న్నారాయణుని నామ
పారాయణం జేసి - పావను లైరిగా॥ కొ॥

3. శమనుని బాధల - శమియించు వానిని
కమలలోచనుని ప్ర - కాశ వరదుని॥ కొ॥

23. బేహాగ్ - చాపు. (కరుణింపుమా భారతీ)

నిను నమ్మితిని రాఘవా - ఆపద్బాంధవ॥ ని॥

1. ముని పత్ని శాప వి - మోచనము గావించి
ఘనకీర్తి గైకొనవా - ఆప॥ ని॥

2. అనుజునిచే సదా - పెనుబాధ పడుచుండు
వనచరేంద్రుని బ్రోవవా - ఆప॥ ని॥

3. పక్షి విహీనుడనై - పక్షియూటి నోడేన
రక్షించు మనఁ గానవా - ఆప॥ నిను॥

4. భద్రగిరీశా - ప్రణుత ప్రకాశా
రుద్రనుత పదరాజీవా - ఆప॥ నిను॥

24. ముఖారి - ఏక. (ఎట్లీదగలనో రాఘవా)

ఎట్లు తరింతువే - ఓ మనసా సి॥ వె॥

1. స్నానమాడలేవు - జప తపంబు లెరుఁగవు
దాన మీయఁజాలవు - ధర్మ మరయ నేరవు సి॥ వె॥

2. కారు వాదులాడెదు - కాని పనులొనర్చెదు
జార చోరులవెంట బ - జారులంట దిరిగెదు సి॥ వె॥

3. భాగవతుల దూరెదు - భోగముల నమ్మెదుఁ వై
భోగ రంగేశు చరణ - ములను నేమఱచెదు॥ సి॥ వె॥

4. నిద్ర నాహారములందున - నెల్ల కాలము బుచ్చెదు
భద్రగిరి ధాముని - ప్రాపుఁజేర కుండిన నీ॥ వె॥

25. శంకరాభరణం - ఆది.

(పరుగులెత్త సాగెన్ అమ్మని)

కాలవశంబు గదా - సర్వము॥ కా॥

1. పరాక్రమ వంతులు - పాండవ వేయులు
పురంబు వెలికా - పురంబుఁజేయుట॥ కా॥
2. కావరమునలో - కాళిని గొట్టెడు
రావణుండు కా - రాగృహస్థుఁడయ్యె॥ కా॥
3. వారి రాసులు - పర్వతములుగ
ధారాధరము న్ము - త్కణంబు లగుటయు॥ కా॥
4. రాముఁడు తన ప్రియ - భామినితో వన
సీమల మృగముల - చెంతఁ దిరుగుట॥ కా॥
5. మహిత యశస్కుఁడు - మహేంద్ర తుల్యుఁడు
నహుషుఁడు నొక ప - న్నగమై యుండుట॥ కా॥
6. హరుండు కుబేర - సఖుండు గల్గియు
కరింబుఁదా భి - క్షాటన మొనరుప॥ కా॥

26. బేగడ - ఏక. (ఇది న్యాయమా)

దరిఁజేర్చరా - దాశరథీ నీ॥ దరి॥

1. తరణి వంశ సుధా - కర రఘు వీరా
నిరుప మానశూర - నీరధి గంభీర॥ ద॥
2. నిజదాసజన - నికరంబులో నీ
భజనఁజేయుచుండు - భాగ్యం బొసంగి॥ ద॥

3. చేసినట్టి పనులఁ - జేసి చేసి చేసి
మోస గాండ్ర చెలిమి - మొదటి నుంచిచేసి
దాస జనులు నిన్ను - ధ్యానించు నెడల
వేసాగి వారిఁ వెక్కిరించు వాడన్॥ దరి॥

27. శంకరా భరణం - జుల్వా.

రారా, నను, బ్రోవ, సమయమి, దేరా॥ రా॥
కౌసల్య, వరకుఁ మారా॥ నను॥

1. వారిధి గర్వ ని - వారణ, భవహార
కారణ, సూనృ - తా, భరణా॥
శ్రీ రమణా - శ్రిత కరుణా
దారిత, దురిత స - మస్త జన [illegible]॥ రా॥

2. కాసు కొఱకు గల - వేసము వేసి
కోస, మొదప్రలం - చము మేసి
పైసా, యే పర - బ్రహ్మ రూపమని
ప్రకాశ నత నీ - భజన మఱచితిని॥ రా॥

28. బేహాగ్ - ఏక (గిరిజా మనోవిహారే)

శ్రీ సీతారామా నేఁ - జేయు మనవి వినుమా
వాసర మణివంశాంబుధి సోమా-వారిదను శ్యామా॥

1. ప్రొద్దు పొడవక నే - నిద్దురన్ లేచి
పెద్దల నెఱుఁగక - మూలను నొక గ
బ్బిలము వలెను నుంటి॥ శ్రీ॥

2. దార సుతాదుల పైఁ - గూరిమి యధికంబై
భూరి దయాకరుఁడౌ నీ ముద్దుల

పేరుల మఱచితిని॥ (శ్రీ)సీ॥

3. పేరాసను దవిలి - గురు దారిద్ర్యము గాంచి
నీరధిలోపల నొక యట్లు నే-నిటునటు తిరిగితిరా॥

29. కీరవాణి - రూపకము. (వరము లొసంగి బ్రోచుట)

నిరతము నిను, దలంచు చుందుం
కరుణా కర, రామచంద్ర! ని॥

1. తరు, ణారుణ, భాసమాన
చరణ, తరణీ, వంశ, భూషణ॥ ని॥

2. పరమ ధార్మికముగ వసుం - ధర పరిపాల నము లోనం
జిరుతలు వృద్ధులు సౌఖ్యముం - జెందుచు నుం, న్నారని
కరుణతో గాం, రీశపావా - నరపతి నినుం బొగడంగ విని
వర ప్రకాశ దాసాఖ్యుంసు-స్థిరమగు పరమునుగోరి॥ ని॥

30. (పరుగులెత్తసాగెన్ వలె)

కలిగి యుండవలయున్ - భక్తిని॥ కలి॥
తొలంగి మెలంగ వలయున్ - గర్వము॥ తొ॥

1. కలకాలంబిని భి - క్షాటన పరులకుం
నెలమి నొసంగుచు - నీశుని భక్తిని॥ కలి॥

2. గౌరవింపవలయున్ - పెద్దలం గౌరవింపవలయు
నూరి జనుల దరిం - జేరి భవము కడ
తేరు మార్గమును - సారెకు నరయుచు॥ కలి॥

3. ఘోరాటవిని వి - హారి మొనర్చుచు
నీర పర్ణముల - నెప్పుడుం దినుచుం
మాఱు పల్కు టకు - నోరు లేకుండం

సారెకుఁ దిరిగెడు - జంతులపై దయ॥ గలి॥

4. తమ తమ నెలవుల - దాఁటక తిరిగి
సమయోచిత కృ - త్యము లొనరించి నాఁ
ట్యమొనర్చుచు గా - నముఁజేయుచుఁ సౌ
ఖ్యమొసంగెడు విహ - గాళిపై పెనుదయ॥ గలి॥

### 31. నాద నామక్రియ - రూపకము.

కోరిన కోరిక లివ్వా - కోదండ రామ॥ నే॥ కో॥
మారీ చాదులను గొట్టి-మఖముఁగాచినట్టి రామా॥కో॥

1. జడల దారి వెంబడించి - జనకుని పురమునకు నేగి
ఉమపతి శేఖరు చాపము - నొక్క పెట్టునవంచి॥
తడయక శుభ ముహూర్తమ్మునఁ
దలి దండ్రుల యాజ్ఞ వడసి
పుడమి సుతన్ - బెండ్లా డిన
భూపకుల లలామ - రామ॥ కో॥

2. ధరణీసుత లక్ష్మణ భర - తాదులు నొక చెంత నుండ
గురువులు మిత్రులు గాయ - సుఖ మోదముఁ జెందఁ
కరువలి సూనుండు పాద - కంజ మొత్త జగముఁనేలు
వరప్రకాశ దాసనుత - పట్టభద్ర శ్రీ రామ॥ కో॥

### 32. కాంభోది - చాపు.

శ్రీరాముల భజన - చేయుచుండెడు వారి
చెంత నుండుట కోరవే - ఓ మనసా॥ శ్రీ॥

1. సారెకు తంబుర - సారంగ శ్రుతులతోఁ
వారిజాతుని కీర్తి - వర్ణించు నారద॥ శ్రీ॥

2. స్నాన సంధ్యాదులఁ - జక్కఁగ నెఱవేర్చి
శ్రీనివాసుని సదా - ధ్యానించు వారల॥ శ్రీ॥
3. సకలాగమ ధర్మ - శాస్త్రముల్ దెలిసిసఁ
ప్రకాశ వరదుని - బ్రణుతించు వారల॥ శ్రీ॥

33. తోడి - ఆది.

మఱువకు మయ్య - మారామయ్యఁ నన్॥ మ॥
కొఱి మాలిన నొక - కుబ్జనిగా నెంచి॥ మ॥
1. పరుల నేనెన్నఁడు - భజియించితినాఁ
కరమునసను కిని - కరమున జూడుము॥ మ॥
2. కృప కృతి సుదతికి - నఱుచేసిన యాఁ
కపటికాకమును - క్షమియింపవె మును॥ మ॥
3. దనుజేంద్రుని సో - దరుఁడు నిన్వేడఁగ
ఎనసి లంకారాజ్య - మీయఁగ లేదో॥ మ॥
4. కరిగిరి సదనా - కాంచన వసనాఁ
సురుచిర వదనా - సూర్య ప్రకాశానన॥ మ॥

34. సావేరి - అట.

సామాన్యుఁడే - రాముఁడు॥
సకల గుణాభి - రాముఁడు రణ భీముఁడు॥ సా॥
1. పామరులకు సదా - భయమ్మైఁ దోఁచువాఁడు
నీమముగల మహా - నియులకుఁ దోఁడు॥ సా॥
2. కాన నంబున కింప్లు - గానకి వసియించి
ప్రాణి కోటులు చిక్కఁ - బట్టి భక్షించెడు
దానవేంద్రు కబంధు - నిల ద్రుంచిన లీలా

మానుష విగ్రహుండే - మానస మా విను॥ సా॥
3. కోతి మూకలు పెక్కు-కూళ చేష్టలు చేయఁ
ఖ్యాతి యయినదె గాదా - విఖ్యాతమయినదెగాద॥
సీత వార్తగాంచి, సేతువు బంధించి
దూతలౌ వారితోఁ - పాతకుఁ వధియించె॥ సా॥

35. ఝంఝూటి - అట. (నాల్గింటి సోయగంబు నెన్న)

శ్రీరాము పాద నీరజములఁ - జేరి కొల్వరా॥
కారుణ్య ధాముఁ-డార్తరక్షకుఁడు విభుఁడురా॥ శ్రీ॥
1. ఖేదంబు తోడ వనమున గజేంద్రుఁడుండగ॥ రా॥ శ్రీ॥
కోదండ ధరుఁడు బిర బిరఁ జేరి-కోర్కెఁదీర్చెగా॥ శ్రీ॥
2. ప్రహ్లాదుని బాధలకు - సైఁపఁజాలక
అహో! శ్రీరామ కావవే యన-నరుఁగావఁడే॥ శ్రీ॥
3. చపల చిత్తమును విడి - సంస్తుతించుమా
సుపరేశు రామ చంద్రుని - సుగుణ ధాముని॥ శ్రీ॥

36. సురట - ఆది.

పాదార విందములకుఁ - బ్రణుతిఁ జేతును॥
1. సాధులై తిరిగెడు - పాంథ జనాళి
బాధల మాన్పెడు - పాదపమైకేను॥ పా॥
2. భవామరులచే - భావనీయమై
భవసాగరమునఁ - బ్రవహణమై చేను॥ పా॥
3. స్వర్గము మర్త్య పాతాళ ములం జేనుఁ
భార్గవినదికి ను - త్పన్న హేతువౌ॥ పా॥

4. ఆర్యులఁ గని స - దానందించు శ్రీ
సూర్య ప్రకాశుఁ గృ - తార్థుఁజేయు మృదు॥ పా॥

37. ఖరహరప్రియ-ఆది. (విడెముసేయవేవలె)

ఆరగింపవే మా యయ్య సీతా - రామయ్య॥ ఆ॥

1. నారికేళ ములు పంచ-దార ముద్గర సూపములను॥ఆ॥

2. కదళీ చూత పనస ద్రాక్ష
ఖర్జూర జంబూ ఫలముల
ముదముతో సర్పింతుఁ గొనుముఁ
సదయత, ప్రకాశ నుత॥ ఆ॥

38. బేహాగ్ - ఆది.

అంగీ కరించుమా - అభయ ప్రదా రామ॥ అం॥
సంగీత లోలా - సద్గుణ శీలా॥ అం॥

1. యామకవాది ని - యమములే మెఱుఁగను
కమలలోచన ని - కరుణ నాపైయుంచి॥ అం॥

2. భక్తులందఱు దీని - పఠియింతురని యథా
శక్తి కొలఁది పద - సరణిని వ్రాసితి॥ నం॥

3. కృతివరభద్రాద్రి - పతి నీకర్పించితి
ఇతరుల కిడ నోడ - హితవుతో దీని॥ నం॥

4. కొరుప్రోలునం బుట్టి గుంటూరు వాసినౌ
వరప్రయోగాన్వయ - ప్రకాశ కృతము॥ నం॥

39. జోలపాట. (జోరవికుల శుభాంగ)

జోజో వసుంధరా - సుత మనోహరా
జోజో మునీంద్ర సారస హృద్విహారా॥ జో॥

1. జనక మహారాజ - చాపంబు విఱిచి
జనక జార్పిత పుష్ప - చందనము దాల్చి
అను వొంద శుభముహూర్త - మునఁ బెండ్లియాడి
మును భార్గవుని దర్ప - మునణంచు రామా॥ జో॥
2. దారిలోపల భర - ద్వాజు దర్శించి
కూరిమితో విందుఁ - గుడిచి చేనుదెంచి
ఆరముగ్గిన పండ్ల - నతి ప్రేమఁ గొనియు
నారీమణిన్ బ్రోచి - నావు రఘురామా॥ జో॥
3. దుష్టరాక్షస మూక - దురమునఁ గొట్టి
శిష్టులౌ వారికిన్ - స్థిర పదవి నిచ్చి
స్పష్టంబుగా భద్ర - శైలమున నిలిచి
ఇష్ట సంపదలీయ - నిందు వచ్చితివి॥ జో॥

## 40. హెచ్చరిక.

శ్రీరామా రఘురామ - శ్రితజన కామా
కారుణ్య గుణధామా - గనుము హెచ్చరిక॥
1. సురలు సఖులవయు సీకై - మొరబెట్టగాను
నరుఁడవై తివి జగ - న్నాథ హెచ్చరిక॥ శ్రీ॥
2. దశరథాత్మజుఁ డవై - ధరను జన్మించి
దిశలందు కీర్తి జెం - దితివి హెచ్చరిక॥ శ్రీ॥
3. పగతులకును కూడ - సుగతి గావించి
జగమేలితివి శ్రీ దా - శరథీ హెచ్చరిక॥ శ్రీ॥
4. లక్ష్మణ సీతలతో - లలి భద్రగిరి పై
సాక్షాత్కరించిన - స్వామి హెచ్చరిక॥ శ్రీ॥

41. సురట - అట (ఛాపత్తు తే మంగళం)

శ్రీ రఘురామా మంగళం - శుభమంగళం శ్రీ

ఘోరకాననమున - గురుని వెంబడించి
తీరైన విద్యలఁ - దేలిన రఘురామా॥ మం॥

1. మునియాగ రక్షణ - మునకు ననుజునితో
నను వ్రొందగా యజ్ఞ - వనికిఁ బోయి
దనుజ తాటకిఁ గూల్చి - దండియా సుబాహు
మొనసి చంపి క్రతు - వునుగాచు శ్రీరామా। మం॥

2. జనక భూపతి ప - న్నిన చాపము ద్రుంప
జనపాలు రందఱుఁ - జేను చుండగా
మునితోఁ జూడఁబోయి - మునుకొని రాజేంద్రు
ధనువుఁ విరచి సీ - తను గొన్న శ్రీరామా॥ మం॥

3. జనకుని యాజ్ఞ మ-న్నన సేయ దండక
వనమునకును పా - వని సీతతోఁ
జేనినంత యొక పర్ణ - శాలలోపల భా
మినినుంచి ఫలముల -కును బోయిన రామా॥ మం॥

4. కపట దైత్యుండు భిక్షా - వేషమునఁ దావచ్చి
చపలాక్షి సీతను - అప హరింప
విపరీతముగ దిశల్ - వెదకి వెదకి తుది
గపిరాజ చెలిమిచేఁ - గాంతన్ గనిన రామా॥ మం॥

5. దనుజుని గళవి - దళనము గావించి
జనక జాతఁగూడి - జలధి దాటి
ఘనమాన యోధ్యాన - గరుఁ జేరి గురు బంధు
జనములతో సౌఖ్య - మున నున్న శ్రీరామా॥ మం॥